నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | జులై 04, 2024 | www.navatelangana.com

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లాలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024కు 10 సంవత్సరాల కాలం సర్వీస్ పూర్తి చేసుకుని, అర్హులైన ఉపాధ్యాయులు ఈ నెల 15లోగా సంబంధిత వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు కాపీలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ధ్రువీకరణతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ప్రభుత్వ యాజమాన్యాల పరిధి ప్రాథమిక, యూపీఎస్, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కేంద్రీయ, జవహర్ నవోదయ, సైనిక్ స్కూల్, ఆటమిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ, ఏకలవ్య, మోడల్, ఆశ్రమ, సెంట్రల్ బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్‌చే అఫిలియేషన్ పొందిన సంస్థలు, ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ పొందిన పాఠశాలల ఉపాధ్యాయులు అర్హులని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ విధివి ధానాలు నేషనల్ అవార్డ్స్ టీచర్స్ వెబ్‌సైట్‌లో ఉపాధ్యాయులు. ప్రధానోపాధ్యాయులు ఈ నెల 15వ తేదీల్లోగా nationalawardstotea chers. education.gov.in అప్లోడ్ చేసుకోవాలని కోరారు.

పంచాయతీ భవనం ప్రారంభం



నవ తెలంగాణ - బాలానగర్

గిరిజన తండాలలో ప్రభుత్వం నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని పెద్దబాయి తండాలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.. అనంతరం మన్నెగూడ గ్రామపంచాయతీలో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. చెన్నంగుల గడ్డ గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ ఆ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల అధ్యక్షురాలు కమల. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్. వెంకటేశ్వర రెడ్డి. వెంకట్ రెడ్డి. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్

• ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఐ.సీ.యూ పురుషుల, స్త్రీల శస్త్ర చికిత్స వార్డ్,ఇంజెక్షన్ వార్డ్,దంత విభాగం,అల్ట్రా సౌండ్ స్కానింగ్ రూం, సెంట్రల్ లేబరెటరీ, డీ అడి క్షన్ సెంటర్, గైనకాలజీ విభాగం,వార్డులను కలి య తిరిగి పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్ లు, రోగులతో మాట్లాడారు. ఆసుపత్రి లో విధులు నిర్వర్తించే డాక్టర్ లు,వైద్య సిబ్బంది హాజరు, మానిటరింగ్ ఎలా చేస్తున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలు సుకున్నారు. ఆధార్ ఆధారిత బయో మెట్రిక్ విధానం ద్వారా డాక్టర్ లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది హాజరు నమోదు చేస్తున్నట్లు కలెక్టర్ కు ఆయన వివరించారు.డీ అడిక్షన్ సెంటర్ లో సైకి యాట్రి విభాగం లో డాక్టర్ లు, సిబ్బంది గురించి, ఇక్కడ ఎటువంటి కేసులు వస్తాయి తెలు సుకున్నారు. గైనకాలజీ విభాగం లో రోజు ఎంత మంది వస్తున్నారు.ఎటువంటి కేసులు వస్తున్నాయి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ను అడిగి తెలుసుకున్నారు. నేరుగా వచ్చే రోగులతో పాటు, పీ.హెచ్.సీ.,సీ.హెచ్.సీ నుంచి రిఫర్ చేసిన కేసులు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 450 బెడ్ లు ఉండగా రోగుల సంఖ్య పెరిగినందున పారిశు ధ్య,సెక్యూరిటీ సిబ్బంది సంఖ్య పెంచాలని కలెక్టర్‌ను కోరారు. ఎస్ఎన్‌సీయూ విభాగం లో డెలివరీ తర్వాత శ్వాస సమస్య, తక్కువ బరువు, నెలలు ముందు జన్మించిన శిశువులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కోసం ప్రతి పాదనలు సమర్పించాలని సూపరిం టెండెంట్‌ను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్, గైనాకాలజీ హెడ్ డా.రాధ,అర్.ఎం. ఓ.లు డా.దుర్గ, డా. శిరీష, డా.భాస్కర్ నాయక్,సి.హెచ్. ఓ రాము నాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాదత్ అలీ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



నవతెలంగాణ - మహమ్మదాబాద్

స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం కలెక్టర్ విజయేందిర బొయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలను ద్వారా దరఖాస్తులు సవరణ తీరు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచి ంచారు. ధరణి దరఖాస్తులు ఎన్ని పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. 21 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. వాటిని త్వరగా పరిష్క రించాలని ఆదేశించారు.అనంతరం బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న10వ తరగతి విద్యార్థులతో మాట్లా డారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి 10వ తరగతిలో మంచి మార్కులు సాధిం చాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో తాసిల్దార్ తిరుపతయ్య, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ యాదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ - రాజాపూర్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు,ఎంపీటీసీల పదవీకాలం జూన్ 5తో ముగియనుండగా బుధ వారం ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ ఆధ్వర్యంలో చిట్టచివరి సర్వసాధారణ సభ్య సమావేశం నిర్వహించారు.అన్ని శాఖల వారీగా ఉన్నా భిన్నా భిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడు తూ సమావేశం నేటితో ముగియనుండగా మండల వివిధ శాఖల అధికారులకు పెండింగ్‌లో ఉన్న ప్రతి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు మరింత చొరవతో ఎలాంటి సమస్యలు రానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తర్వాత వచ్చే పాలకులు మరింత మం చిగా సేవలందించాని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ అట్ల ప్రభాకర్ రెడ్డి, వైష్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో మచందర్, కోఆప్షన్ నెంబర్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటిన డీసీఎంఎస్ చైర్మన్

నవతెలంగాణ - రాజాపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి నేటి నుంచి మొక్కలు నాటి వాటిని రక్షించే బాధ్యత తీసుకొని , రాబోయే తరానికి మంచి వాతావరణాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్, ఏవోనరేందర్, ప్రభుత్వం ఆసుపత్రి డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



డబుల్ .. ట్రబుల్ ..!

• ఇండ్ల పట్టాల పంపిణీలో అవకతవకలు...!
• బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి... కాంగ్రెస్ వచ్చినా తీరు మారలే..!
• లబ్ధిదారుల యుద్ధానికి కారణమైన పాలకులు
• పాత పట్టాలు ఉన్న జర్నలిస్ట్‌లకు బదులు ఇంకొకరి కేటాయించడంతో ఘర్షణలు
• మాజీ మంత్రి , అధికారులు చేసిన తప్పులకు జర్నలిస్ట్ లబ్ధిదారులు బలి
• జర్నలిస్టు మధ్య పంచాయతీలు.. కోర్టులలో కేసులు



నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి బూబ్ నగర్ జిల్లా జర్నలిస్టుల తో పాటు ఇతర లబ్దిదారులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలలో డబుల్ .. ట్రబుల్ మారింది. గత ప్రభుత్వ హయాంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని దివిటి పల్లి , వీరన్నపేట్ క్రిస్టియన్ పల్లి జే జే జర్ కాలనీ అన్ని చోట్ల కలిపి దాదాపు 4000 పైగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించారు. ఈ ఇండ్ల పంపిణీలో అధికారులు, నాయ కులు అవినీతికి పాల్పడటంతో అర్హులకు కాకుండా అన ర్హులకు ఇండ్లు కేటాయించారనే ఆరోపణలు లేకపోలేదు. ఒక్కో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మూడు నుంచి ఐదు లక్షల వరకు అమ్ముకున్నారు. ఈ విషయం లో పలువ్రరు జైల్ పాలు కాగా ఇంకొందరు తప్పించుకొని తిరుగుతున్న పరిస్థితి. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం పడి పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీలో అవకతవకలు జరిగాయని. మేము అధికారం లోకి వచ్చిన వెంటనే విచా రణ చేసి లబ్దిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో చెప్పిన విధంగానే విచారణ ప్రారంభించింది .. ఎందుకో తెలువదు . సామాన్యులు బలి అవుతారు అనో ,లేదా ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమా తెలియదు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో దోపిడీ చేసిన వారి పై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి . జర్నలిస్టుల పట్టాల విషయానికొస్తే. ఎస్వీఎస్ గుట్టపై ప్రస్తుత మహబూబ్ నగర్ ఎంపీ మాజీ మంత్రి డీకె అరుణ జర్నలిస్ట్‌లకు ప్లాట్లు పట్టా లుగా ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం పోయి బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం తెచ్చింది. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జర్నలిస్ట్ లకు ఇచ్చిన పట్టాలు వాపసు ఇవ్వండి మేము డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తాం అని జర్నలిస్టుల ప్లాట్ల పట్టాలు వాపస్ తీసుకున్నది. జర్నలిస్ట్ లకు ఇండ్లు కట్టించి ఇవ్వడం లో కాలయాపన చేసింది. కాంట్రాక్టర్‌లు దొరకడం లేదని భూమి లెవెల్ చేయాలని తప్పకుండా కట్టిస్తం అని తెలుపుతూ వచ్చింది. మాజీ మంత్రి కూడ 4 పోర్టు పోలి యోలు పెట్టుకొని కూడా జర్నలిస్ట్‌లకు ప్లాట్ల పట్టాలు వాపసు తీసుకున్న వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో జాప్యం చేశారు. ఆ సమయంలో తెలంగాణ వర్కింగ్ జర్న లిస్ట్ ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలమూరు నుంచి ప్రగతి భవన్ వరకు జర్నలిస్టుల పాదయాత్రకు హైకోర్టు నుంచి అనుమతులు తీసుకున్నారు. రేపు ఉదయం పాదయాత్ర మొదలవుతుంది అనగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు నేరుగా ఫెడరేషన్ జర్నలిస్టు నాయ కులను జిల్లాలో పనిచేస్తున్న వివిధ సంఘాల నాయకులను పిలిచి అందరు జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి పాదయాత్ర విరమింపజేశారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జర్నలిస్ట్ లకు పూర్తి ఇండ్లు నిర్మించకుండానే కేవలం 17 ఇండ్లు నిర్మించినవి ఇస్తు మిగతావి కాంట్రాక్టర్ కడతారు అని డబల్ బెడ్ రూమ్ ఇల్లు పట్టా ఇచ్చారు. ఎలక్షన్లు వచ్చినయ్ బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయింది.. కాంట్రాక్టర్ ఇండ్లు కట్టలేనని చేతులెత్తేశాడు. మీరు ఇండ్లు నిర్మాణం చేసుకోండి నేను బిల్లు ఇస్తానని కాంట్రాక్టర్ ఒక్కొక్క జర్నలిస్ట్ ఇంటిదగ్గర నుంచి అగ్రిమెంట్ చేసుకుంటున్నారు .దీనికి హౌసింగ్ అధికారులు సహకరిస్తున్నారు. అయితే జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీలో అవకతవకలు జరిగాయి. పాత పట్టాలు వాపసు ఇచ్చిన వారికి కొందరికి ఇండ్లు రాలేదు పట్టాలు రాలేదు , వాళ్ల ప్లాట్ల లో ఇంకొకరికి పట్టాలుగా ఇచ్చారు. ఇలా కేటాయించడంతో కొద్దిమంది జర్నలిస్టులు కోర్టుకు వెళ్లారు. మరి కొంతమంది జర్నలిస్ట్ లు ఒకరిపై ఒకరు అంతర్యుద్ధం చేసుకుంటున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా పంపిణీలో అధికారులు తప్పు చేయడంతో మాజీ మంత్రికి సైతం పట్టాలు ఇచ్చిన కూడ జర్నలిస్ట్‌లలో వ్యతిరేకత ప్రారంభమైంది.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల జాబితా తయారీలో రెవెన్యు లీలలు..

రేవెన్యు శాఖ లో ఎన్నో సంవత్సరాల భూ రికార్డులు పట్టాల జాబితాలు కాస్రా పహాణీలు రికార్డ్ రూమ్ లలో భద్రంగా ఉంటాయి. మహబూబ్ నగర్ జిల్లా లో కొంత మంది పైరవీ కారులు గతం లో పట్టాలు పొందారు. ఆ జాబితా రెవెన్యు రికార్డులలో భద్రంగా ఉంటుంది.. మాజీ మంత్రి లబ్దిదారుల పట్టాల జాబితా తయారు చేయించి నప్పుడు రెవెన్యు అధికారులు పాత రికార్డులను తిరిగేకుండానే మళ్ళీ పట్టాల జాబితా తయారు చేశారు. ఇక్కడే మోసం జరగింది.. డబల్ బెడ్ రూమ్ల లబ్దిదారుల మధ్య వివాదానికి దారి తీసింది. .పాత రికార్డ్‌ల ప్రకారం కొంతమంది జర్నలిస్ట్ లు 200 వందల గజాలు ప్రభుత్వం నుంచి పొందారు ఇతరులకు అమ్ముకున్నారు. మళ్ళీ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జాబితా తయారు చేయించినపుడు అధికారులు గత రికార్డులు పర్యవేక్షణ చేయకుండానే మళ్లీ జాబితాలో వీళ్ళ పేర్లు పెట్టారు.. ఒక సారి పట్టాలు పొంది అమ్ముకొని మళ్ళీ పొందిన వారిపై ఒక్కసారి కూడా 75 నుంచి 100 గజాల స్థలం కూడ పొందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యు అధికారులు చేసిన తప్పులకు నిజమైన నిరుపేదలు జర్నలిస్టులు బలి అయ్యారు. ఇండ్ల పట్టాలు ఇచ్చి కూడా అందరి హృదయాల్లో మాజీ మంత్రి చెడ్డవారయ్యారు. ఇప్పుడు లబ్దిదారులు కేసులు కొట్లాటలు కూడా ఇవే డబుల్ డబుల్ పొంది అమ్ముకొని మళ్ళీ ఎలా పట్టాలి ఇస్తారని బహిరంగంగా విమర్శిస్తున్నారు. మొత్తం మీద మహబూబ్ నగర్ నియోజకవర్గంలో నిర్మించిన నాలుగువేల డబుల్ ఇండ్లు.. ట్రబుల్ లోనే ఉన్నాయి.. ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

జర్నలిస్టులకు న్యాయం చేయాలి..

ఎస్వీఎస్ గుట్ట దగ్గర అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ల విషయంలో అధికారులు తాత్సారం చేయరాదు. కొంతమంది జర్నలిస్టులకు ఇళ్లను పూర్తి చేసి మిగతా వాళ్ళను విస్మరించడం న్యాయం కాదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలి. లేనిచో మరోసారి ఉద్యమాన్ని చేపడతాం.

– వాకిట అశోక్ కుమార్,
టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహబూబ్ నగర్.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వార్డులలో నెలకొన్న ప్రతి సమస్యను చక్కదిద్దేందుకు వార్డు ఆఫీసర్స్ కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ పురపాలక సంఘం కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్‌తో జరిగిన రివ్యూ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి వార్డు ఆఫీసర్ విధిగా తమతమ వార్డు లోని ప్రతి ఇంటిని సందర్శించాలని, ప్రతి ఇంటికి సంబంధించిన కనీస సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలి పారు . వార్డులో ఉన్న సమస్యకు ఆ వార్డు ఆఫీసర్ పూర్తిగా అవగాహన కలిగి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల్ని ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలకు సంబంధించి తొలి ఫోన్ కాల్ వార్డు ఆఫీసర్స్ కే రావాలని , వార్డు ఆఫీసర్స్ దృష్టికి వచ్చిన సమస్యలు మున్సిపల్ చైర్మన్‌కి, కమిషనర్‌కి తెలియజేయాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లోనే మహబూబ్ నగర్ మున్సిపాలిటీ ని ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే రూ.260 కోట్ల తో సీసీరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ కోసం టెండర్లు పూర్తి కాగా, రూ.600 కోట్ల తో ప్రభుత్వానికి ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించడం జరుగిందని గుర్తు చేశారు. ప్రజలకు కలిగే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు మున్సిపాలిటీ కోసం 24/7 ఒక కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌కి ఆదేశాలు జారీ చేశారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా సేవ చేయాలని, టౌన్ ప్లాన్ విషయంలో చాలా కాంప్లేంట్స్ వస్తున్నాయని, వాటి మీద తగు జాగ్రత్తలు తీసుకోవాలని వార్డు ఆఫీసర్స్ కి సూచించారు. హరితహారం సందర్భంగా విద్యా ర్థుల చేత వారి తల్లి పేరున కనీసం ఒక్క మొక్కను నాటించాలని సూచించారు.ఈ సందర్భంగా కనీసం ప్రతి ఒక్క వార్డులో వెయ్యి మొక్కలు నాటిం చాల న్నారు. హరిత హారం సంద ర్భంగా లక్ష మొక్క లు నాటాలని లక్ష్యంగా చేసుకుని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వార్డు ఆఫీసర్స్, అధికారులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహిళల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హన్వాడ మండలంలోని, 14 గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులను అందించి ఆయన మాట్లాడారు. మహిళల సంక్షేమానికి ఈ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగానే మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ మొదలు పాఠశాల భవనాల నిర్మాణాలను కూడా అప్పగిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకానికి పెళ్లి అయిన నెలలోపే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోంటే సరిపోతుందని, ఎలాంటి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించవద్దు అని హెచ్చ రించారు. ఆడ కూతురు పెళ్లి చేసిన ఏ తల్లిద ండ్రులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి, లబ్దిదారులందరికి కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగి ందని, చెక్కులు తీసుకున్న అందరి పెదాలపై చిరు నవ్వు కనిపిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా , కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎక్కడా కమీషన్ల సంస్కృతి లేదని, ఏ సంక్షేమ పథకానికి చిల్లి గవ్వ ఏ అధికారికి, ఏ నాయకుడికి ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అధికారం చేపట్టిన తొలి రోజే మేము పాల కులం కాదు సేవకులం అని గౌరవ ముఖ్యమంత్రి స్పష్టం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల వారికి సేవ చేయ డానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో హన్వాడ మండల తహసీల్దార్ కిష్టా నాయక్, హన్వాడ ఎంపీటీసీ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్, డీసీసీ కార్య దర్శి టంకర కృష్ణయ్య, నాయకులు బీ సుధాకర్ రెడ్డి, మారే పల్లి సురేందర్ రెడ్డి, నవనీత, లింగంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ లీకేజీ ప్రభుత్వాలు

• కాంగ్రెస్ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గతంలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వాలు లీకేజీకి పెట్టింది పేరు అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే నీళ్ల నిధులు నియామకాలు గుర్తుకొస్తాయని, ఇక్కడి పోరాటాలకు చెల్లించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు. 10ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లి ప్రతి పరీక్షను లీకేజీ చేసి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికీ లక్షలాదిమంది విద్యార్థులు కష్టపడి చదివిన నీటు పరీక్షను లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడి లీకేజీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోలేని బీజేపీ నాయకులు తమపై విమర్శలు చేయడం తగునా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల కలలను నెరవేర్చే పనిలో నిమగ్నమైందన్నారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల కాలంలోనే 28,942 ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి వదిలేసిన వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా చట్టంలోని అనేక చిక్కులను విడదీస్తూ నిరుద్యోగులకు న్యాయం చేసే పనిలో ఉందని తెలిపారు. మాజీ మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న పోస్టులు డిగ్రీ లెక్చరర్ మొదలుకొని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టుల వరకు లెక్కలు చెప్పడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. వారి పాలనలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. మరో రెండు వారాలలో కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందని, ఆ ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. ఈ ఈ సమావేశంలో మీడియా సెల్ మైనార్టీ విభాగం అధ్యక్షులు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆసుపత్రిలోని సిబ్బంది, విద్యుత్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి మౌలిక వసతులపై ఆరా తీశారు. నిన్న, మొన్న ఆసుపత్రిలోని జరిగిన విద్యుత్ సమస్య వెంటనే పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. తొందర్లోనే నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటుచేసి వాటి ద్వారా ఆసుపత్రికి కరెంటు సరఫరా చేసి మరల ఆసుపత్రిలో విద్యుత్ సమస్య రాకుండా శాశ్వత పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

తెలుగుదేశం జెండావిష్కరణ

నవతెలంగాణ - బాలానగర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం హయాంలోనే ప్రజలు చైతన్యవంతులయ్యారని తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యులు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని వీరన్న పల్లి గ్రామంలో తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1991లో నందమూరి తారక రామారావు అసెంబ్లీలో మొదటిసారిగా అడుగు పెట్టడం జరిగిందని అన్నారు. 2024 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. తెలుగుదేశం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . ఇప్పటి నుంచి ప్రతి గ్రామంలో తెలుగుదేశం జెండాలను ఎగురవేస్తామని అన్నారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్య క్షుడు జుర్కు భీమయ్య, నర్సింహులు.. తెలుగు నరసింహులు. జంగయ్య, లింగయ్య. ఉడితేల గ్రామానికి చెందిన కృష్ణయ్య గౌడ్ శంకరయ్య. నర్సింహులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుకుమార్ గౌడ్. ఫరూక్నగర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాచారం వెంకట య్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులకు ఘన సన్మానం

నవతెలంగాణ- గండీడ్

మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో బుధ వారం ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి మం డల ఎంపీటీసీల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఎంపీటీ సీలను పూల మాల శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డిని మండల ఎంపీడీవో దేవన్నఎంపీఓ శంకర్ నాయక్ పూల మాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,పెంట్యా నాయక్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యద ర్శులు,ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీటీసీలు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బాలానగర్

ఎంపీటీసీలుగా గెలిచి ఐదు సంవత్స రాలు ప్రజలకు సేవ చేసిన మండల ప్రాదేశిక సభ్యుల వారి పదవి కాలం చేయడంతో బుధ వారం మండల అభి వృద్ధి అధికారి కార్యాల యం సిబ్బంది మండల సమావేశం మంది రంలో ఎంపీపీ కమ లతో పాటు ఎంపీటీసీ సభ్యులను కొంత మందిని ఘనంగా సన్మానించారు. మరి కొంతమంది వీడ్కోలు పార్టీకి హాజరు కాలేదు. మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు వీడ్కోలులో పాల్గొ న్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

2

గురువారం | జూలై 4, 2024 | www.navatelangana.com

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా గురువారం నిర్వహిస్తున్న విద్యాసంస్థలను బంద్‌ను విజయ వంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. బుధవారం ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు ఆత్మకూర్ పట్టణ పరిసరాల్లోని పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలకు బంద్‌కు సహకరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రం లీకేజీ, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్న అధిక ఫీజుల విషయం, రాష్ట్రంలో ఉన్న పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్లతో చేపడ్తున్న బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ, పీడీఎస్‌యూ తదితర వామపక్ష సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ ఇటీవల ప్రమాదంలో తీవ్ర గాయాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం బుధవారం స్థానిక నాయకులు బాధితుడికి నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు రామస్ గౌడ్, రాము, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు కళ్లల్లో ఆనందం నింపడమే ధ్యేయం

- 3,500ఎకరాలకు సాగునీరు
- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ -మదనాపురం

రైతుల కండ్లలో ఆనందం నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటు నందిస్తుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మదనాపురం మండలం దుప్పల్లి గ్రామ శివారులో పేరూరు ఎత్తిపోతల పథకం ద్వారా రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు బుధవారం ఆయన పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్, కర్వేన ప్రాజెక్ట్ ఉన్నా పేరూరు రైతుల పొలాలకు నీరు అందకపోవడంతో గత కొన్నేళ్లుగా నిరాశకు గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రితో మాట్లాడి పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా తిర్మలాపూర్, వెంకటగిరి, వెంకంపల్లి, పేరూరు, రేకులంపల్లి, దుప్పల్లి, అమ్మాపూర్‌లోని 3,500 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సంవత్సరంలోగా పనులను పూర్తి చేసి నీరు అందిస్తామని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్ కుమార్‌రెడ్డి, జేఈ.రనిల్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల నాగన్న, రాఘవేందర్ రెడ్డి, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సాహాయనిధి చెక్కులు పంపిణీ చేయండి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ మంత్రి సింగిరెడ్డి లేఖ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

గత ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయాలంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో తాను వేల మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేశానన్నారు. ఆ నిధులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారని ఇంకా 1500 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అందులో 500 మందికి సహాయ నిధి మంజూరై పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఆ చెక్కులను జిల్లా కలెక్టర్ ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని లేదంటే నేరుగా లబ్ధిదారులకు పోస్టు ద్వారా అందజేయాలని కోరారు. మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ తన హయాంలో మంజూరు అయ్యాయని వాటిని ఇప్పటి ఎమ్మెల్యే తానే మంజూరు చేసినట్లు పంపిణీ చేయడాన్ని తాను ఆపేక్షిస్తున్నానన్నారు. ఆ చెక్కులను కలెక్టర్ ద్వారా గాని నేరుగా లబ్ధిదారులకు పోస్ట్ ద్వారా గాని అందజేయాలని లేఖలో పేర్కొనట్లు తెలిపారు. అదే విధంగా పెండింగ్ ఉన్న వెయ్యి దరఖాస్తులను పరిశీలించి ఫండ్స్ త్వరగా మంజూరు చేయాలని ముఖ్య మంత్రిని కోరారు. లేకుంటే దరఖాస్తు దారులకు కారణాలను వివరిస్తూ లేఖలు పంపించాలన్నారు.

అజ్జకోలుకు బస్సు సౌకర్యంపై హర్షం



గ్రామానికి వేసిన బస్సు వద్ద అజ్జకొల్లు గ్రామస్తులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలం అజ్జకోలు గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించడంపై బుధవారం గ్రామ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా గ్రామానికి బస్సు నిలిపివేయడంతో ప్రజలు ఎంతో అవస్థలు పడ్డారన్నారు. గ్రామ కాంగ్రెస్ నాయకుల విన్నపం మేరకు బస్సును నడుపుతున్నందుకు వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాకిట సత్యం, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, గొల్ల శ్రీనివాసులు, సాయిబాబ, జూరాల రాములు, రాములు గౌడ్,బ్రహ్మయ్య,కల్వరాల శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరి దేవేందర్,కరుణాకర్ రెడ్డి ,మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాయకుల పరామర్శ



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు పట్నం కురుమక్క అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాజామైనొద్దీన్, మండల నాయకులు అక్కల మహదేవన్ గౌడ్ గ్రామ నాయకులతో కలిసి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెట్ల సాయిలు, నాయకులు జయన్న, చెన్నప్ప, శ్యామ్ సుందర్, చంద్రన్న, మహేందర్, బాలకృష్ణ, అంజనేయులు, తదితరులు ఉన్నారు.

ఏం తినేటట్లు లేదు..!

- పెరిగిన కూరగాయల ధరలు
- ఏది కొన్నా రూ.80కి పైనే..
- ఆందోళన చెందుతున్న సామాన్యులు
- ధరలను నియంత్రించలేక పోతున్న పాలకులు



మార్కెట్లో కూరగాయల ధరలు రోజు రోజుకూ మండిపోతుండడంతో ఏం తినేటట్లు లేమని సామన్య జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం టమోటా చారుతోనైనా కడుపు నింపుకుందామన్నా.. కిలో రూ.80 ఉండడంతో కొనలేక కారం పొడితో సరిపెట్టుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలను నియంత్రించాల్సిన పాలకులు పట్టించుకోక పోవడం లేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..



నవతెలంగాణ- ఆత్మకూరు

గతేడాది వర్షాలు సరిగా లేక పోవడంతో కూరగాయన సాగు పడి పోవడం.. పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి అంతంత మాత్రంగా ఉండడంతో కూరగాయల ధరలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. కూరగాయలు కొందామని మార్కెట్‌కు వెళ్లిన వినియోగదారులు వాటి ధరలు చూసి బెంబేళెత్తుతున్నారు. టమోటా రూ.80, బెండకాయ రూ.80, దొండకాయ రూ.80, బీర్నీస్ రూ.120, చిక్కుడు రూ.120కి పైనే అమ్ముతున్నారు. ఇక ఆకు కూరల ధరలు సైతం కూరగాయలతో పోటీ పడుతుండడంతో వారానికి సరపడ కూరగాయలు కొందామని వచ్చిన వారు రెండు రోజులవి మాత్రమే తీసుకొని వెను దిరుగుతున్నారు. రోజు కూలీలైతే కనీసం తమోటాను కూడా కొనలేక పోతున్నారు. చేసిన కూలి సగం కూరగాయలకే పోతే మిగితా సరుకుల పరిస్థితి ఏంటని కారం పొడితో సరిపెట్టుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరుగుతున్న ధరలను నియంత్రించాల్సిన పాలకులు పట్టించుకోక పోవడంతో సామాన్య జనం ఏమీ కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించి ధరలు నియంత్రించాల్సి ఉన్నా వారు మార్కెట్ల వైపు కనెత్తి చూడక పోవడంతో వ్యాపారులు తమ ఇష్టాను సారం విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు తాము పండించిన కూరగాయలను వారే విక్రయించేందు కోసం ఏర్పాటు చేసిన రైతు బజార్లు చాలా ప్రాంతాల్లో కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో రైతు బజార్లు ఉన్నా వాటిల్లో దళారులదే రాజ్యం. కూరగాయల మార్కెట్లో ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారని కొనుగోలుదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కూరగాయల ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

అధిక ధరలకు విక్రయిస్తున్నారు



గద్వాల్, మదనాపురం కంటే ఆత్మకూర్ ప్రాంతంలో కూరగాయలు అధిక ధరలకు అమ్ముతు న్నారు. సామాన్య ప్రజలకు భారమవుతున్న నిత్యవసర వస్తువుల ధరలను ముఖ్యంగా కూరగాయల ధరలను అధికారులు నియంత్రించాలి.

- బి.రాబర్ట్, లింగన్న ,
వామపక్ష నాయకులు, ఆత్మకూరు

ధరలు తగ్గించాలి



గత కొన్ని రోజుల నుంచి కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో కొనలేని పరిస్థితిలో ఉన్నాం. కావున కూరగాయల ధరలు తగ్గించాలని కోరుతున్నాను.

- బి.వెంకటమ్మ,
వినియోగదారురాలు, ఆత్మకూర్

ధరలను నియంత్రించాలి



ఆత్మకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో నిత్యావసర సరుకులతో పాటు కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ముఖ్యంగా కూరగాయల ధరలు గత కొన్ని రోజుల నుంచి ధరలు పెంచుతూ అమ్మడం జరిగింది. దీనివలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ధరలు నియంత్రించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

- సీ.రాజు, సీపీఐ(ఎం) నాయకుడు, ఆత్మకూరు

ప్రజాసేవకు అంకితమై అభివృద్ధికి తోడ్పడాలి

- జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

నవతెలంగాణ-అమరచింత

ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతనిధులు ఎల్లప్పుడూ ప్రజాసేవకు అంకితమై గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి కోరారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రాదేశిక సభ్యుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గత ఐదేళ్ల పరిపాలనలో అమరచింత మండలంలోని ప్రాదేశిక సభ్యులు తమ తమ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేసిన సందర్భంగా సంతృప్తికరంగా ఉందని లోకనాథ్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో గ్రామాలకు వచ్చిన నిధులతో గ్రామ అభివృద్ధిని చేశారని తెలిపారు. గత ఐదేళ్ల నుంచి గ్రామాల్లోని ప్రజలతో మమేకమై అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకొని సంతృప్తి ఉందని అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన అరకొర నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజాసేవలో ఉండి మళ్లీ ఎన్నికలలో నిలబడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న సమావేశంలో ఎంపీపీ చుక్క మాలతి, జడ్పిటిసి మార్కా సరోజ, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, నందిమల్ల ఎంపిటిసి హనుమంతు, నాగల్ కడుమూర్ ఎంపీటీసీ పార్వతమ్మ, కొంకనివానిపల్లి ఎంపిటిసి శకుంతలమ్మ లకు ఘనంగా సత్కరించారు. అనంతరం జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డికి ఎంపీటీసీ లందరూ ఘనంగా సన్మానం చేశారు.



అమరచింత మండల ఎంపీటీసీ, జెడ్పీటీలకు సన్మానం చేసిన దృశ్యం

జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ఎంపీపీ ,ఎంపీటీసీ, జెడ్పిటిసిల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ అనుభవాన్ని పాలు పంచుకున్నారు. అదేవిధంగా అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు సేవలను కొనియాడారు. అదేవిధంగా వైస్ ఎంపీపీ కోటేశ్వర్ ఎంపీపీ సూచనలు పాటిస్తూ మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి రావడం జరిగిందని, ప్రజలకు సేవ చేసేవారే నిజమైన ప్రజాప్రతినిధులని, ప్రజా ప్రతి నిధులకు ప్రభుత్వ అధికారులు అను సంధానంతో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర చాలా ఉన్నదన్నారు.

అనంతరం ఎంపీపీ, వైస్ఎంపీపీ, ఎంపిటిసి, జడ్పి టిసిలను ఆయా గ్రామాల ప్రజా ప్ర తినిధులు, ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటేశ్వ ర్ జెడ్పిటిసి శివరంజని , తాసిల్దార్ రా జు, మండల పరిషత్ అభివృద్ధి అది. కారి సుజాత ,మున్సిపల్ చైర్మన్ గాయ త్రి రవికుమార్, కమిషనర్ నాగరాజు ,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు వామన్ గౌడ్, పిఎసిఎస్ రేచింతల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, పిఎసిఎస్ ఆత్మకూరు అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, ఆత్మకూర్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమూద్ పాషా,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు , మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్,వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టం

- ఎంపీపీ శైలజా కురుమూర్తి

నవతెలంగాణ-పెబ్బేరు

రాజకీయంగా పదవులు పొంది ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని పెబ్బేరు ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ అధ్యక్షతన పదవీ కాలం ముగియడంతో ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడు తూ గడిచిన ఐదు సంవత్సరాల్లో మండల అభివృద్ధి కోసం కృషి చేశామని, రాజకీయంగా ప్రజలు పదవులు ఇచ్చారని దాన్ని అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ పదవి చేపట్టానని పదవీకాలంలో సహకరించిన వారందరికీ అభినందనలు తెలిపారు. ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో ఎన్నుకోబడి ప్రజా సేవ చేసే రాజకీయ నాయకులకు పదవీ విరమణ లేదని అన్నారు. కంచిరావుపల్లి ఎంపీటీసీ రాధా యాదగిరి మాట్లాడుతూఅభివృద్ధి పనులకు నిధులు లేవు గ్రామంలో గౌరవం లేదు అలాం టి ఎంపీటీసీ పదవి ఎందుకు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూగ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులే కీలకం అని అన్నారు. అనంతరం ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఎండి సత్తార్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు తాజా మాజీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు,అధికారులు పాల్గొన్నారు.



డీఎంఈ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులు వేతనాల పెంపు కోసం బుధవారం డీఎంఈ వైద్య విధాన పరిషత్, కమిషనర్ కార్యాలయాల ను ముట్టడించారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా, ఏరియా, సిఎచ్‌సి ఆసుపత్రిలో పనిచేస్తున్న శాండిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీపనగండ్ల ,ఆత్మకూర్ ఖిల్లా ఘనపూర్ రేవల్లి సిఎస్సి ల కార్మికులు, గంధం శీను , నరసింహ, రాజేష్ ,కుమార్ ,వరుణ్ మోహన్ బాబు, కళాతమ్మ కవిత,రాణి ,లక్ష్మమ్మ ,పార్వతమ్మ ,మణెమ్మ, సుజాత ,పార్వతి ,అలివేల తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సెలవుల్లో కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం నుంచి ఈ నెల 25 వరకు వ్యక్తిగత కారణాలవల్ల సెలవులపై వెళ్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రకటనలో తెలిపారు. ఆయన స్థానంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు కలెక్టర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూనట్లు ఆమె బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సెలవుల అనంతరం తిరిగి ఆదర్శ్ సురభి వనపర్తి కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పి మెరిట్ లిస్ట్ సరిచూసుకోండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లా వైద్యఆరోగ్య శాఖలో ఎంఎల్‌హెచ్‌పి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు మెరిట్ లిస్టు ప్రకటించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మెరిట్ లిస్టును చూసుకొని ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, గడువు దాటిన తర్వాత వచ్చే అభ్యంతరా లను పరిగణలోకి తీసుకోబడవని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www.wanaparthy.telanfana.gov.in వెబ్‌సైట్ చూడాలని, అలాగే 855580 2369, 8639397082 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

వాట్సాప్‌లో అసభ్య పదజాలం- కేసు నమోదు

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణానికి చెందిన మున్సిపల్ కమిషనర్ ఇంటి పన్ను చెల్లింపు పై డిమాండ్ నోటీసు పంపించగా, పట్టణానికి చెందిన నర్సింహ అనే వ్యక్తి ఆత్మకూరు వాట్సప్ గ్రూపు నందు, మంగళవారం రాత్రి 7702674371 ఫోన్ నెంబర్‌తో అసభ్య పదజాలంతో కమిషనర్ పంపిన నోటీసులు, వాళ్ల కట్టిన రసీదులు వాట్సాప్‌లో పెట్టాడు. దీంతో బుధవారం గ్రూపులో పెట్టిన వారిపై చర్య తీసుకో వాలని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.

రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణ సమీపంలో కొత్తకోట రోడ్డుపై బుధవారం సాయంత్రం రెండు బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై నరేందర్ సమాచారం మేరకు జూరాల గ్రామానికి చెందిన నరసింహ ఆత్మకూరు పట్టణంలో నివాసం ఉంటున్నాడు. బుధవారం సాయంత్రం ఆయన బాలకృష్ణాపురం నుంచి ఆత్మకూరుకు బైక్‌పై వస్తుండగా మరో బైక్‌పై వస్తున్న దుప్పల్లి గ్రామానికి చెందిన రంజిత్ వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో నరసింహ కిందపడి తలకు తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-పెబ్బేరు

మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ళ గ్రామానికి చెందిన గంజాయి కాశీం (25) ఒకటవ తేదీన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు మృతుడి తల్లి గంజాయి సత్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఖిల్లాఘనపూర్‌కు చెందిన సందాపురం లక్ష్మి, అలాగే వనపర్తి జిల్లా కేంద్రంలోని23 వార్డులోని బక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. బుధ వారం ఆయా గ్రామాలకు చెందిన నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య , వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ ,నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వెంకటేష్ , సింగిల్ విండో వైస్ చైర్మన్ క్యామ రాజు, జన్ను మధు, సత్తిరెడ్డి, సాక సాయి, ఉప్పరి వెంకట్, రాములు , గంగారపు రాజు, వడ్డే వెంకటేష్, కందూరు రాజు, వడ్డే రాజు బొంబాయి మన్యం, మన్నెంకొండ కురుమూర్తి ,పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
గురువారం | జూలై 04, 2024 | www.navatelangana.com

దరఖాస్తుల ఆహ్వానం : డీఈఓ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024కు 10 సంవత్సరాల కాలం సర్వీస్ పూర్తి చేసుకుని, అర్హులైన ఉపాధ్యాయులు ఈనెల 15లోగా సంబంధిత వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ డాక్టర్ యం.గోవిందరాజులు బుధవా రం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు కాపీలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ధ్రువీకరణతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ప్రభుత్వ యాజమాన్యాల పరిధి ప్రాథమిక, యూపీఎస్, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కేంద్రీయ, జవహర్ నవోదయ, సైనిక్ స్కూల్, ఆటమిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ, ఏకలవ్య, మోడల్, ఆశ్రమ, సెంట్రల్‌బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్‌చే అఫిలియేషన్ పొందిన సంస్థలు, ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ పొందిన పాఠశాలల ఉపాధ్యాయులు అర్హులని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ విధివిధానాలు నేషనల్ అవార్డ్స్ టీచర్స్ వెబ్‌సైట్ లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈనెల 15వ తేదీలోగా http://nationalawardstoteachers.education.gov.in వ్యక్తిగతంగా అప్‌లోడ్ చేసుకోవాలన్నారు.

మాస్టర్ మైండ్ స్కూల్‌కు ప్రిన్సిపాల్ ఉన్నారా..?

- ఇంచార్జ్‌కు ఉన్న విద్యా అర్హతలు ఏమిటి..?
- బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



నవతెలంగాణ -బిజినేపల్లి

మాస్టర్ మైండ్ స్కూల్‌కు అసలు ప్రిన్సిపాల్ ఉన్నారా..? ఇన్‌చార్జ్‌కు ఉన్న విద్యా అర్హత ఏంటని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. బహుజన విద్యార్థి సమాఖ్య (బీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో బిజినపల్లి మండల విద్యా శాఖాధికారి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ మైండ్ స్కూల్‌లో ప్రభుత్వ పరమైన ఎలాంటి నిబంధనలు అమలు కావడం లేదని విమర్శించారు. మాస్టర్ మైండ్ స్కూల్‌కు అసలు ప్రిన్సిపాల్ అనే వ్యక్తే లేడన్నారు. ఇంచార్జ్ అనే పేరుతో ఎలాంటి అర్హత లేని సుబ్బారెడ్డి అనే వ్యక్తి చేతిలో విద్యార్థుల భవిష్యత్తు పెట్టడం దారుణమ న్నారు. సుబ్బారెడ్డి విద్యా అర్హతలు ఏంటో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పీఈటీ అనే వ్యక్తి అసలు పీఈటీ కాదన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు డ్రైవర్‌గా, స్కూల్ వేళల్లో పీఈటీగా పని చేయడం ఏంటని నిలదీశారు. అధిక ఫీజులపై కూడా దృష్టి సారించాలని కోరారు. మండల విద్యా శాఖాధికారి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పరుశరామ్, బిజినాపల్లి మండల అధ్యక్షులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి వట్టెం శివకృష్ణ, బీఎస్ఎఫ్ నాయకులు శివ, రాజుపాల్గొన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ

నవతెలంగాణ - బల్మూరు

అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోరటి శివ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నల్లమల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉన్నదని, రెండు పర్యాయాలు అచ్చంపేట ఎమ్మెల్యేగా పని చేశారని గుర్తు చేశారు. ఎంతో కాలంగా స్వతహాగా వైద్య వృత్తి పట్ల ఈ ప్రాంతంలో మంచి పలుకుబడి కలిగిన వ్యక్తిగా ఉన్నారని అలాంటి వ్యక్తికి మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించినట్లయితే మరింత ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతారన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి అచ్చంపేట ప్రాంతానికి సంబంధించి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

10న ఉచిత కంటి చికిత్స శిబిరం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా అంధ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో ఈనెల 10న బుధవారం ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. క్యాటరాక్ట్ కంటి పొర గల వారికి, దృష్టిలోపం గల వారికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని, ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్‌నగర్ ఏనుగొండలోని లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి ఆపరేషన్ నిమిత్తం పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా బీపీ, షుగర్, రక్త పరీక్ష, కరోనా పరీక్ష, ఒక రోజు ముందుగానే చేయించుకోవాలని, రోగులు తమవెంట ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీ, సెల్ నెంబర్ తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9440454284 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

నేను బడి కట్టాను.. నువ్వు డ్యాం కట్టు

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-తాడూరు

నేను బడి కట్టాను నువ్వు డ్యాం కట్టు అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి సవాల్ విసిరారు. తాడూరు మండల కేంద్రంలోని సిర్సవాడ తాడూరు పాఠశాలలను సందర్శించి ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను విద్యార్థుల భావి భవిష్యత్తు తరతరాలుగా గుర్తుండే విధంగా మండలంలోని రెండు పాఠశాలలను నిర్మించాను. మీరు కూడా సిర్సవాడ దుందుభి వాగులో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకు నీ సొంత డబ్బులతో డ్యాం నిర్మించి రైతులకు, ప్రయాణికులకు రాకపోకలు ఇబ్బంది కలిగించకుండా చూడాలన్నారు. అంతేగాని కోట్లు ఖర్చుపెట్టి పాఠశాల నిర్మిస్తే కనీసం ప్రారంభోత్సవానికి పిలువని మీరు నా పేరు చెబితే జరిగేది కాదని ప్రజల గుండెల్లో నేనున్నానన్నారు. నేను పదేళ్ల ఎమ్మెల్యే కాలంలో తాడూరు కాలేజీకి కూచికుల సౌభాగ్య జూనియర్ కళాశాల ఆదర్శంగా తీసుకొని పాఠశాల నిర్మించాలన్నారు. అభివృద్ధి అంటే ఇలా ఒకదానిపైన ఒకటి అభివృద్ధి చేసుకోవాలే తప్ప పేర్లు చెడపడం సరికాదని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి సూచించారు. పాఠశాల వసతులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో గొప్పవారై మీ తల్లిదండ్రులకు మీ ఊరికి నాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు గడ్డం మాషన్నా, పర్వతాలు, బాలకృష్ణ, కృష్ణయ్య ప్రసాద్, ఎ.ర్రోళ్ల రాజు, భీమయ్య, గడ్డం రాంబాబు, వేదాని పేట శంకర్, ఎర్రోళ్ల బాలరాజ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. క్లబ్ 34వ అధ్యక్షులుగా దొడ్ల రాధా రెడ్డి కార్యవర్గాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ నూతన అధ్యక్షులుగా దొడ్ల రాధారెడ్డి, కార్యదర్శిగా వాస లక్ష్మి, కోశాధికారిగా సూరంపల్లి నాగరాణి, మిగతా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ శివ్వ శ్రీనివాస్, రీజియన్ సెక్రటరీ ప్రేమకుమార్ రెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు హకీం విశ్వప్రసాద్, దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, క్లబ్ మొదటి మహిళా అధ్యక్షురాలు దొడ్ల ఇందుమతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు బీజేపీ దిలీప్, సుధాకర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు దొడ్ల నారాయణ రెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన ఫర్టిలైజర్ ప్రారంభం



కోడేరు : మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూరెడ్డి సురేందర్ రెడ్డి అండ్ బ్రదర్స్ శివసాయి ఫర్టిలైజర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావును వారు ఘనంగా సన్మానించారు.

కోడేరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన నూతన ఫర్టిలైజర్‌లో క్రిమి కీటక సంహారిని మందులు, ఎరువులు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని, ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని సరసమైన ధరలకు కొనుగోలు చేయాలని వారు కోరారు.

జూపల్లితోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యం

- 11వ వార్డు కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యమవుతుందని 11వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ అన్నారు. బుధవారం పట్టణంలో 11వ వార్డులో మిషన్ భగీరథ కనెక్షన్ ఉందా..? లేదా..? ఏ ఇంటికి అయితే పూర్తిగా తాగునీరు వస్తలేవో అలాంటి ఇండ్లను గుర్తించి వారికి నీళ్లు వచ్చేలా చేయాలని మిషన్ భగీరథ సిబ్బందికి, నగర పంచాయతీ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వార్డులో వర్షాలకు పడిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లని గుర్తించి వారిని సురక్షిత ప్రాంతంలో ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. మంత్రి జూపల్లి సహకారంతో 11వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇప్పటికే జూపల్లి 11వ వార్డు అభివృద్ధి కోసం సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి 58 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. త్వరలోనే పనులు కూడా ప్రారంభమవుతాయని కౌన్సిలర్ తెలిపారు. ఇంటింటికీ తిరిగి వార్డు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

మొలచింతలపల్లి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ
- చెంచు సమస్యలపై చెంచులతో చర్చించిన కలెక్టర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని మొలచింతలపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం సందర్శించారు. బాధిత మహిళ ఈశ్వరమ్మ ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆమె ఇంటికి వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలను, పిల్లల చదివు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరి కావాల్సిన అవసరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రూ.5లక్షలతో ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ భూమి సాగు చేసేలా నీటి అవసరాలను తీర్చేలా చూడాలని సూచించారు. తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయించుకోవాలని హెడ్మాస్టర్‌కు సూచించారు. పనులకు ఎలాంటి నిధుల కొడతలేదని స్పష్టం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ 9వ తరగతిలో వచ్చిన మార్కుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టుల వారిగా క్లాసులు జరుగుతున్నాయా అని అడిగారు.



మంచిగా చదివి ఉన్నతంగా రాణించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులతో కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన రుచికరంగా మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని, వారంలో మూడు గుడ్లను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. అనంతరం గ్రామంలోని భ్రమరాంబ కాలనీని కలెక్టర్ సందర్శించారు. అనంతరం అక్కడ నివాసముంటున్న చెంచుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డు లేని చెంచులకు కొత్త ఆధార్ కార్డు అందించేందుకు గ్రామంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, చెంచులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ కార్డును పొందాలన్నారు. కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిన వెంటనే అందజేస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ఆసరా పెన్షన్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను చెంచులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. చెంచు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అవసరాలను తీర్చేందుకే నేడు సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోడు భూములు ఎవరైతే సాగు చేసుకుంటున్నారో వారికి న్యాయం చేస్తానని, కొత్తగా అడివిలో చెట్లు నరికి సాగు చేసేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. అడవులు మన సంపదని అడవులను రక్షించుకోవడం మన ప్రథమ కర్తవ్యమన్నారు. చెంచుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని మళ్లీ గ్రామాన్ని సందర్శిస్తానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, కొల్లాపూర్ ఆర్డీవో పి.నాగరాజు, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, కొల్లాపూర్ తహసిల్దార్ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై పటిష్ట నిఘా పెంచాలి : కలెక్టర్

- మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేద్దాం



నవ తెలంగాణ-కందనూలు

మాదక ద్రవ్యాల రవాణా, అమ్మకాలపై నిఘా పెంచాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి మాదక ద్రవ్య నిరోధక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీఎంహెచ్ఓ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణాపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి, రవాణా వినియోగంపై కమిటీ సమావేశ అధికారులు పటిష్ఠ నిఘా పెట్టి జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నందు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్థాలపై అవగాహనను కల్పించాలన్నారు. ప్రతి ఆంటీ డ్రగ్ కమిటీల నందు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఐదుగురికి తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల హాస్టల్‌లో ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. ఎన్‌జీవోలు, స్వచ్ఛంద సంస్థలను మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములను చేయాలన్నారు. అత్యధికంగా గంజాయి వినియోగిస్తున్న వారికి డి-అడిక్షన్ సెంటర్లకు సిఫారసు చేసి వైద్యం అందించాల న్నారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్యపై పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం పటిష్ఠ ఏర్పాట్లు నిర్వహిస్తోందన్నారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రధాన ప్రాంతాలు, చెక్ పోస్టుల వద్ద 24గంటలు నిఘా ఏర్పాటు చేశామన్నారు. గ్రామా లను గంజాయి విక్రయదారుల ఆశలో పడి రైతులు గంజాయిని పండించినట్ల యితే, కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖాధికారి రోహిత్ గోపిడి, జిల్లా వైద్యాధి కారి డాక్టర్ సుధాకర్ లాల్, జిల్లా ఎక్సైజ్ అధికారిని, ఇతర పోలీసు, విద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



కల్వకుర్తి టౌన్ : జీవితాలను నాశనం చేసే మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉంటే వారి భవిష్యత్తు బాగుంటుందని నాగర్‌కర్నూల్ సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో సైబర్ జాగృతి దివాస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కల్పించారు. స్థానిక సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్



నవ తెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ మాట్లాడుతూ గురువారం జరిగే విద్యాసంస్థల బంద్‌ను దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. ఎన్‌టీఏను తక్షణమే రద్దు చేయాలని, అదేవిధంగా నీట్ యూజీసీ నెట్ సీఎస్ఆర్‌యూజీసీ కంబైన్డ్ నెట్ అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలన్నారు. నీట్ పరీక్షకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. జాతీయ పరీక్షల సమగ్రతకు కృషి చేయాలి విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలన్నారు. ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యపై రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాగేసుకొని విద్యపై పూర్తి నియంత్రణ కోసం యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలని, నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపేయాలన్నారు. ఇటీవల వీహెచ్ఏ అడ్మిషన్లు భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరి నిబంధనను ఎత్తేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, దేశంలో పాఠశాలల మూసివేతను విరమించుకోవాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడీకి నియంత్రణ చట్టం తెచ్చి అధిక ఫీజులు నియంత్రణ చేయాలన్నారు. విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, లక్ష్మణ్, రాజేష్, అంజి, శివ, అభినయ్ పాల్గొన్నారు.



అలాగే నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, ఎన్‌టీఏ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నీట్ విద్యార్థుల పట్ల ఎన్‌టీఏ ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు.

అచ్చంపేట : గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్దన్ సైదుల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సంతోష్‌లు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ నాయకులు, తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్, డీవై ఎఫ్ఐ తాలూకా అధ్యక్షులు మహేష్, రమేష్, లక్పతి, రవి నాయక్, సుల్తాన్, నరేష్ ఉన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్



నవతెలంగాణ-బిజినేపల్లి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16ఏండ్ల పిల్లలకు అందిస్తున్న ప్రత్యేక ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకాలను ప్రతి బుధ, శనివారాలలో నిర్వహిస్తున్న సార్వత్రిక టీకా కార్యక్రమంలో తప్పనిసరిగా అర్హులైన చిన్నారులందరికీ నాణ్యమైన టీకాలు అందించాలని జిల్లా టీకాల అధికార కే.రవికుమార్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మంగనూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న సార్వత్రిక టీకా పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సిబ్బంది ఆశా కార్యకర్తలు ముందుగానే గుర్తించిన చిన్నారులకు వేస్తున్న టీకాల పంపిణీ నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన ప్రభుత్వం సరఫరా చేసిన టీకాలను తప్పనిసరిగా మొదటి స్టేజీలోనే అందించాలని ఆయన సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈనెలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం తయారీపై ఇంటింటా ప్రతి తల్లులకు, బాలింతలకు ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. కాలానుగుణంగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితమైన వాటిని తాగితే వచ్చే విరోచనాలు, జ్వరాలు, వాంతులపై తీసుకోవాల్సిన చర్యలను అవగాహన కల్పించాలన్నారు. విరేచనాలు రాకుండా నీటిని మరగకాచి, చల్లార్చి, వడపోసి తాగాలని సూచించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలో విద్యార్థులకు నేరుగా ఓఆర్ఎస్ ద్రావణ తయారీ విధానాన్ని అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, పర్యవేక్షకులు కేశవులు, ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి, పి.పద్మ జ్యోతి, అంగన్వాడీ కార్యకర్త సుగుణ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల వేధింపులపై షీటీం అవగాహన సదస్సు

నవ తెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలికలపై వేధింపులకు వ్యతిరేకంగా షీ-టీమ్స్ సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో చట్టాలపై, సెల్‌ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, జిల్లాలో ఉన్న షీ-టీమ్స్ బృందం విద్యాసంస్థల్లో బాలికల రక్షణ కొరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆకతాయిల వేధింపులకు గురి అవుతున్న బాలికలైన, మహిళలైనా షీ-టీం బృందాల ఫోన్ నెంబర్ 8712657676 లేదా 18ను వినియోగించుకోవాలని సూచించారు. యువతులు ధైర్యంగా ఉండి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే వారి పేర్లు ఫోన్ నెంబర్లు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. బాలబాలికలు తమ లక్ష్యాలను ఎంచుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థులు మంచి స్థానంలో ఉన్నప్పుడు వారి తల్లిదండ్రులు విద్య నేర్పిన గురువులు ఎంతో ఆనందిస్తారని, విద్యార్థులకు మంచి అలవాట్లు నేర్చుకొనుటకు తల్లిదండ్రులు గురువులు ఎంతో కృషి చేస్తారని అందుకు తగ్గట్లుగా నడుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలకపల్లి ఎస్సై నరేష్, షీ టీం ఇన్చార్జి విజయలక్ష్మి, షీ-టీం మెంబర్ వెంకటయ్య, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలత, పద్మావతి స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ శివప్రసాద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తే ఎందుకు ఓడిపోయావు

- కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రోహిణి



నవతెలంగాణ-తాడూర్

అభివృద్ధి చేస్తే ఎందుకు ఓడిపోయావని మర్రి జనార్దన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రోహిణి సందమల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయ ఆవరణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాడూరు సిర్సవాడలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నిర్మించిన అని చెప్పుకుంటున్న మరి జనార్దన్ రెడ్డి నిర్మించిన రూ.60లక్షలు ఎలా డ్రా చేశావన్నారు. సొంతంగా అభివృద్ధి చేస్తున్నానని చెప్పి ప్రభుత్వం నిధులను కాజేశారని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంగలని మాట్లాడుతున్న మరి జనార్దన్ రెడ్డి నల్లమట్టి అమ్ముకొని పెద్ద దొంగ అయ్యాడన్నారు. ఇలాంటి మాటలు మానుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటయ్య, సింగల్ యిండో చైర్మన్ రామచంద్ర రెడ్డి, బుచ్చయ్య, శేఖర్, యారా రమేష్, కోటీశ్వర్, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాప్రదినిధుల పదవి విరమణ



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలో కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు ఉప్పునుంతల మండల ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు పదవి విరమణ సమావేశం ఉంటుందని ఎంపీపీ, తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యేకు హైదరాబాదులో కార్యక్రమాలు ఉండడం వలన ప్రజలు, కార్యకర్తలు అందరూ సమయపాలన పాటించాలని తెలిపారు.

రూ.6వేల పింఛన్ అమలు చేయాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక



నవ తెలంగాణ-కందనూలు

వికలాంగులకు రూ.6వేల పింఛన్ అమలు చేయాలని వికాలంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని బుధవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ.6వేల పింఛన్ అందిస్తామని, పురుష వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, 2016 వికలాంగుల రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామని, వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఈ హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011 నుంచి వికలాంగులకు కేవలం 300 పింఛన్ ఇస్తుందని పెరిగిన ధరలకు అది ఏమాత్రం సరిపోదని, వికలాంగుల పింఛన్ కేంద్ర ప్రభుత్వం రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కల్యాణ లక్ష్మి ప్రోత్సాహకాలు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. జిల్లాలో వికలాంగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాలుగా ఈ కమిటీ సమావేశం జరగలేదన్నారు. ఈ సమస్యలపై కలెక్టర్ కార్యాలయం అధికారి చంద్రశేఖర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, వికలాంగులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో వెంకటయ్య, ఆంజనేయులు, లింగం గౌడ్, మహేష్, శ్రీకాంత్, ఆనంద్, బంగారయ్య, అలివేలు, చంద్రయ్య వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి ఆవు మృతి



తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సంజీవపూర్ గ్రామానికి చెందిన నిన్నేపల్లి ప్రశాంత రావుకు చెందిన పాడి ఆవు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు ఆయన తెలిపారు. బుధవారం గ్రామంలోని తన పొలంలో ఆవు మేస్తూ విద్యుత్ ట్రాన్స్‌ఫారాలకు తగలగా విద్యుత్ ఉత్పత్తి వాడికి మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. ఈ ఆవు విలువ రూ.80 వేలు ఉంటుందని తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు, గ్రామస్తులు కోరారు.

ఎన్‌టీఏను రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - నారాయణపేట

ఎన్‌టీఏ ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ కోరారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యారంగ సమస్యల పరిష్కారానికి గురువారం ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీవైఎల్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని, పశ్నపత్రం లీకేజ్ తో తీవ్ర ఆందోళనకు గుర వుతున్నారని అన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ పై కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమా ండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా సంస్థల్లో అనేక మౌళిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియం త్రించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు సహకరించాలని కోరారు.

నేటి విద్యా సంస్థల బంద్‌ను..
జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

మక్తల్ :రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని పిలుపునిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కన్వీనర్ టీ శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అసమర్థ ఎన్‌టీఏను రద్దు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని, నెట్ నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని , పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని తదితర డిమాండ్లతో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే రేపటి విద్యాసంస్థల బందుకు ప్రభుత్వం ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు ప్రిన్సిపాల్ సహకరించాలని కోరారు . వివిధ మండలాలలోని ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ ఉద్యమంలో విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేయాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల..
సమస్యలను పరిష్కరించాలి

- డీఓసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో తెలంగాణ ప్రగతిశీల భవన , ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు బీ. నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా డీఓసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డెలివరీ, డెత్, మ్యారేజ్ గిఫ్ట్ కొరకు భవన నిర్మాణం కార్మికులు సంక్షేమ పథకం ద్వారా వచ్చే డబ్బుల కోసం చేసుకున్న దరఖాస్తులు దాదాపు మూడు, నాలుగు సంవత్సరాలు గడుస్తున్న అధికారులు డబ్బులు మంజూరు చేయకుండా కార్మికులను చెప్పులు అరిగేలా లేబర్ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు గుర్తింపు కార్డులు పొంది ఉండి డెలివరీ, మ్యారేజ్, డెత్ అప్లికేషన్ చేసుకొని ఉన్న అనేక కారణాల చేత పెండింగ్లో ఉంచి సంవత్సరం రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత డీసీఎల్ కార్మికులను పిలుచు కొని ఎంక్వయిరీ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మీరు భవన నిర్మాణ కార్మికులు కాదు, వ్యవసాయ కూలీలని దరఖాస్తులను పెండింగ్‌లో పెడుతున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్నప్పుడు ఎంక్వయిరీ చేసి ఏఎల్ఓ దరఖాస్తు తీసుకొని రిసీవ్డ్ అప్లికేషన్ పైకి పంపుతామని చెప్పి సంవత్సరం గడిచిన తర్వాత డీసీఎల్ మళ్లీ ఎంక్వయిరీ చేయడం సరైనది కాదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికునికి డబ్బులు వెంటనే మంజూరు చేయాలని, లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, చెన్నప్ప, జిల్లా నాయకులు కనుక రాయుడు, నరసింహ, నారాయణ, తిమ్మన్న, బాలు, రాజు, నరసింహులు, హనుమంతు తదితరులను పాల్గొన్నారు.

హామీ మేరకు పింఛన్‌ను పెంచాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



నవతెలంగాణ నారాయణపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కే.కాశప్ప, రాధ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ రు. 6000 లు తక్షణమే పెంచాలని, 2011 నుంచి కేంద్ర ప్రభుత్వం వాటా పింఛన్‌లో కేవలం రూ.300రూపాయలు మాత్రమే ఉందని, ధరల పెరు గుదల కనుగుణంగా పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. 2024 జనవరి నుంచి పెరిగిన పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి ఏడు నెలలు గడుస్తున్న ఇదివరకు అమలు కాలేదని అన్నారు. వెంటనే అమలు చేయాలని కోరారు. 2014 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17 ను విడుదల చేసిందని, దీనిని వెంటనే రద్దు చేయాలని కోరారు. 2015 సంవత్సరం కంటే ముందు సదరం ధ్రువపత్రం పొందిన వారికి ఆన్‌లైన్‌లో ప్రింట్ తీసుకునే అవకాశం లేదని, వీటిని వెంటనే అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. విక లాంగుల పురుషులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని పేర్కొ న్నారు. ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ బ్యాక్ పోస్టులకు చర్యలు చేపట్టి వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రతినెల 5వ తేదీ లోపు పింఛన్ పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, తీవ్రవైకల్యం కలిగిన వికలాం గులకు ప్రత్యేక అలవెన్స్ కోసం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రాణా ప్రతాప్‌కు సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నారాయణమ్మ, వెంకటయ్య, కతాల్ హన్మంత్ రెడ్డి, పెంట య్య శ్రీహరి, లక్ష్మణ్, రంగయ్య నరేందర్, బాబు ,రవి కృష్ణ ,వెంకటేష్, శ్రీని వాస్ రెడ్డి, అమృతమా, అలవేలు, మొగులప్ప వికలాంగులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు
వారాంతపు సెలవులు అమలు చేయాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి కె రాములు

మక్తల్ : మక్తల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి కె రాములు డిమాండ్ చేశారు. బుధవారం మక్తల్ లో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (అనుబంధం ఐఎఫ్‌టీయూ) కమిటీ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో గేట్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డోగి అశోక్ అధ్యక్షత వహించగా ఐఎఫ్ టీయూ జిల్లా కోశాధికారి కె రాములు మాట్లాడుతూ సబ్బులు, చెప్పులు , నూనెలు , దుస్తులు ఇవ్వాలని ,వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మక్తల్ పట్టణంలో 80 మంది కార్మికుల అవసరం ఉండగా 40 మంది కార్మికులతో ప్రస్తుతం పని చేస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలు గడిచిన కార్మికులకు సంబంధించిన సబ్బులు, నూనెలు, బట్టలు, చెప్పులు ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తున్నారన్నారు. సేఫ్టీ కిట్స్ కూడా ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ వార్షిక బడ్జెట్లో మునిసిపల్ కార్మికులకు కేటాయించినటువంటి నిధులు ఏమయ్యాయో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన నూనెలు సబ్బులు బట్టలు చెప్పులు సేఫ్టీ కిట్స్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఈశ్వరయ్య, గంగన్న, ఆశన్న,రవి,బండారి బాలు,జి కృష్ణయ్య, మహేశ్వరమ్మ, శంకరమ్మ, సుజాత, ఆకాశ్, హన్మంతు, రామలింగం, వెంకటేష్,డి నర్సింలు, బండారి మల్లేష్, మారుతి, మారెప్ప జగ్గలి బాబు, జగ్గలి ఆంజనేయులు పాల్గొన్నారు.



మొక్కలు నాటి సంరక్షించాలి : జెడ్పీ చైర్‌పర్సన్



వతెలంగాణ - నారాయణపేట

మొక్కలు నాటి సంరక్షించాలని జెడ్పీ చైర్‌పర్సన్ కె. వనజ ఆంజనేయులు గౌడ్ సూచించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ అధ్యక్షతన రెండవ స్టాండింగ్ కమిటీ (గ్రామీణ అభివృద్ధి) నాల్గవ స్టాండింగ్ కమిటీ (విద్య , వైద్య సేవలు) సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్ పర్సన్ హాజరై మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా 12 లక్షల మొక్కలను లక్ష్యంగా పెట్టుకున్నందున వాటిని నాటి సంరక్షించాలని, డీఆర్డీఏ పీడీ ని చైర్పర్సన్ కోరారు. మిషన్ భగీరథ ఇంట్రాలో భాగంగా ఇంకా మిగిలి పోయిన పనులను పూర్తి చేయాలని చైర్పర్సన్ ఆదేశించారు. మూడవ స్థాయి సంఘం (వ్యవసాయం) సమావేశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గౌని సురేఖ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయం పశుసంవర్ధక, అటవీ, మత్స శాఖ, భూగర్భజన శాఖ లకు సంబంధించిన అంశాలను చర్చించారు. మధ్యాహ్నం నాలుగవ స్థాయి సంఘ సమావేశం విద్య , వైద్య స్థాయి సంఘానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ అధ్యక్షత వహించారు, ఈ సమావేశంలో చైర్పర్సన్ మన ఊరు మనబడి కార్యక్రమం లో భాగంగా మొదటి విడిత 158 పాటశాలల్లో ఇంకా పూర్తి కాని 76 పాటశాల పనులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తిచేయాలని విద్యా శాఖ అధికారిని ఆదేశి ంచారు. కేజీబీవీలో, పాఠశాలలో శు భ్రమైన త్రాగునీరు, పారిశుధ్య లోపాలు లేకుండా చూసుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ విషయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీని పెంచాలని, పల్లె దవ ఖానాలో ఫర్నిచర్, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.ఈ సమా వేశంలో కో ఆప్షన్ సభ్యులు తాజు ద్దీన్, జిల్లా పరిషత్ సీఈవో రాజేశ్వరి , జిల్లా అధికారులు తదితరులు పాల్గొ న్నారు. స్త్రీ , శిశు సంక్షేమ ఐదవ స్థాయి సమావేశం సర్వ జెడ్పీటీసీ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. నారాయణపేట జెడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్, ఊట్కూర్ జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్, సంబంధిత జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు : షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు షీటీం విధుల పై, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ కాని స్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన, ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన, బ్లాక్ మెయిల్ చేసిన, ఇబ్బందులకు గురి చేసిన, అమ్మాయిల వెంట వెంటపడిన, వేధించి సతాయించిన వెంటనే షీ టీం నెంబర్ 8712670398 కాల్ చేయాలని, మీ పేరు డీటెయిల్స్ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని , అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా షీ టీం కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు డబ్బు రూపకంగా నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయా లని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయాలని చూసిన ఎక్కడైనా జరిగినచో చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 100 నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు. విద్యార్థినులు, అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్న కేసైనా కూడా ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు. ఇలాంటి చర్యలకు పాల్పడినచో చట్టరీత్య చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా, భరోసా సెంటర్ టీం సభ్యులు దేవి, రాధిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తాం

- ఆత్మీయ వీడ్కోల సమావేశంలో ప్రజాప్రతినిధులు



నవ తెలంగాణ - ఊట్కూర్

పదవి కాలం అయిపోయినా కానీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను గుర్తించి సేవకులుగా పనిచేస్తామని జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ లక్ష్మీనారాయణ రెడ్డితోపాటు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు అన్నారు. బుధవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీటీసీల పదవీకాలం పూర్తి కావడంతో ఆత్మీయ వీడ్కోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అందరూ ప్రజాప్రతినిధులు ఒకతాటిపై ఉండి అభివృద్ధి పనులు చేయటం జరిగిందన్నారు. అధికారులతో కలిసిమెలిసి ప్రజాప్రతినిధులు దగ్గర పని చేసుకోవటం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు.మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేశా రన్నారు. అనంతరం ఎంపీడీవో ధనంజయ గౌడ్ మాట్లా డుతూ మండ లంలోని ప్రజా ప్రతినిధులు ప్రజలు చాలా సహాయ సహకారాలు అధికారులకు అందిస్తున్నారన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవడానికి ముందు ఉంటారన్నారు. గ్రామాలలో మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులకు ఎప్పటికీ సహాయ సహకా రలు ఉండాలని సూచించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు రాబోయే రోజులు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ చిన్న సురయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు కరోన కష్టకాలంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు అనంతరం తహసీల్దార్ వ్యవసాయ శాఖ ఏఓ గణేష్ రెడ్డి, ఏపీఓ సత్య ప్రకాష్ రిటైర్డ్ , ఎంఈఓ వెంకటయ్య, సూపరింటెండెంట్ కొండయ్య తో పాటు తదితరులు మాట్లాడారు. అనంతరం జెడ్పీటీసీ, ఎంపీపీ తోపాటు మండలంలోని ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్ (సబ్బు) మండలములోని ఎంపీటీసీలు , మాజీ సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సాఫీగా సాగిన మండల సర్వ సభ్య సమావేశం



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆవరణలో ఎంపీడీవో పావని ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారుల సమావేశంలో ఏర్పాటు చేసిన మండల రెవెన్యూ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ శ్రీకాళ రాజ వర్ధన్ రెడ్డి అధ్యక్షత వహి ంచారు. వివిధ శాఖలకు సంబంధించిన అధి కారులు పాల్గొని అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. మరికల్ మండల పరిధిలో అస్త వ్యస్తంగా ఉన్న పని చేస్తున్న అం గన్వాడీ కేంద్రాలు ఆయాలకే పరిమిత మైనవి, టీచర్లు అంగన్వాడీ కేంద్రాలకు రావడం లేదు. ఒ క్కొక్క కేంద్రంలో పిల్లల సంఖ్య చాలా తక్కు వగా ఉన్నారన్నారు. మిషన్ భగీరథ అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో ప్రస్తావించారు. మండలంలోని పలు రహదారిలో కోయిల్ సాగర్ లిఫ్ట్ కెనాల్ పక్కన నారాయణపేట పట్ట ణానికి వెళ్తున్న మిషన్ భగీరథ తాగునీటి పై పులైను లీకేజీ అయి దాదాపు 8 నెలలు గడుస్తున్నా మిషన్ భగీరథ అధికారులు స్పందించలేదన్నారు. అనంతరం ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో వారిని ఘనంగా సన్మా నించారు. ఎంపీడీవో పావని,స్పెషల్ ఆఫీసర్ నరేందర్, వైస్ ఎంపీపీ రవికుమార్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పదవీకాలం ముగి సిన ఎంపీటీసీలు, కార్యక్రమం ముగింపు సంద ర్భంగా ఎంపీపీ శ్రీకళ సభను ఉద్దేశించి మాట్లా డుతూ..గత 10 సంవత్సరాల కాలంలో సాఫీగా జరిగిందని, జరగబోయే కాలంలో మళ్లీ పదవిలోకి వచ్చిన వారు మరికల్ మండలం అభివృద్ధి పథంలో నడి పించాలని కోరుతూ అందరికి హృదయ పూర్వకంగా నమస్కరించారు.

బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి : పీఆర్టీయూ టీఎస్



నారాయణపేట : ఉపాధ్యాయుల బదిలీలో భాగంగా బదిలీ అయిన ఎస్ జీటీ ఉపాధ్యాయులను వెంటనే బే షరతుగా విడుదల చేయాలని నారాయణపేట జిల్లా విద్యాధికారి మమ్మద్ అబ్దుల్ ఘనీకి పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ పక్షాన నారాయణపేట జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్దన్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుధవారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఎస్జీటీ ఉపాధ్యాయుల మనోవేదన గూర్చి జిల్లా విద్యాధికారికి వివరిస్తూ, బదిలీ అయిన ఎస్ జి టి ఉపాధ్యాయులను వెంటనె ప్రస్తుతం పని చేయుచున్న పాఠశాల నుంచి రిలీవ్ చేసి వెంటనే నూతన పాఠశాలలో 1 జులై 2024 న చేరినట్టుగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇబ్బంది గల పాఠశాలలో విద్యా వాలంటీర్లను గతంలో వలె నియమించి ప్రస్తుతం పని చేయుచున్న పాఠశాల నుంచి ఉపాధ్యాయులను రెండు రోజులలో విడుదల చేయకపోతే నిరసన కార్యక్రమం చేస్తామని తెలిపారు. అదేవిధంగా బదిలీలో సాంకేతిక కారణాల వలన నష్టపోయిన వారి సమస్యలు పరిష్కారించాలని ఎస్ ఏ పదోన్నతుల్లో మిగిలిన ఖాళీలను భర్తీ చేయాలని, మ్యూచువల్లో వచ్చిన వారికి బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట, దామరదిద్ద మండలాల అధ్యక్షులు సత్య నారాయణ, ఎం.రఘువీర్, సత్య నారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నరేష్, అర వింద్ పీఆర్‌టీయూ నాయకులు రాంచంద్రం రెడ్డి, మహేష్, సత్యపాల్ సాయప్ప, రాములు,ఆర్.కే.అశోక్, సాయిలు, నర్సింహా రెడ్డి,శివకుమార్ పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పోర్ల గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా నాయకులు కార్మికులతో సభ్యత్వం చేయించారు. ఈ కార్యక్ర మం లో జిల్లానాయకులు కనకరాయుడు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు

నీట్ ర్యాంకర్‌కు సన్మానం



నవ తెలంగాణ - ధన్వాడ

స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకొన్న - 2021 -22 బ్యాచ్ కు చెందిన వి రోహిత్ IIT రాజేంద్రనగర్ గిరిజన జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి నీట్‌లో 720 మార్కులకు గాను 516 మార్కులు సాధించి నీటిలో 2375 ర్యాంకును సాధించారు.దీంతో బుధవారం గురుకులంలో విద్యార్థికి సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారామ్ వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు, హౌస్ మాస్టర్ కృష్ణయ్య, పీడీ రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీపీ ఎక్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి దంపతులకు, కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్ అమీన్ పూర్ కొల్లూర్ పగిడి మారి గ్రామాల ఎంపీటీసీలకు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లెపల్లి అశోక్ , చందాపూర్ రవికుమార్ , అర్పుత్ అమీన్ పూర్ శేఖర్ రెడ్డి, పగడి మారి జాఫర్‌తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంపల్లి నారాయణ , ఓ బ్లా పూర్ అంజప్ప, తిప్రస్ పల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓబ్లా పూర్ లో గ్రామ సభ..

మండలంలోని ఓబ్లా పూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. అందరూఅభివృద్ధి పనులకు తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రత్యేకా ధికా రులు, పంచాయత్ కార్యదర్శితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం..
కమిషనర్లను నియమించాలి

- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్

నవతెలంగాణ - ధన్వాడ

సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఆర్టీఐ సీసీ జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తుదారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసు కోగా, 30 రోజులు ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వక పోతే, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ వేసిన కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు, ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టం వచ్చి రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా చట్టం నిబంధనలపై అధికారులకు కనీస అవగాహన ఉండటం లేదని. సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇన్‌చార్జీ కుర్మయ్య, గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యా సంస్థల బంద్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా గురువారం జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కన్వీనర్ టి.శివకుమార్ బుధవారం ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమర్థ ఎన్‌టీఏను రద్దు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని నెట్ నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని తదితర డిమాండ్లతో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే రేపటి విద్యాసంస్థల బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు ప్రిన్సిపాల్ సహకరించాలని కోరారు. వివిధ మండలాలలో ఉన్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు, విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఉండవల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నీట్ పరీక్ష కావడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బంద్‌ను నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు, మధు తెలిపారు.

గట్టు ఎస్సైకి ఘన సన్మానం



నవతెలంగాణ-గట్టు

మండలంలో నూతనంగా ఇటీవల మండలానికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎస్సై కేటీ.మల్లేష్‌ని మండల నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బలరాం నాయుడు కమిటీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రాజకీయాలకు అతీతంగా శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా సీనియర్ నాయకులు విజయ్ కుమార్, జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు, మండల ఉపాధ్యక్షులు దయాకర్, సురేష్, శివప్ప, అంజనెయులు, తిమ్మప్ప, దస్తగిరి, భీమస్ గౌడ్, కృష్ణ, జమ్మన్న, రాఘవెంద్ర, తిమ్మన్న, జయన్న బజారన్న పాల్గొన్నారు.

తరగతి గది, కాంపౌండ్ వాల్ ప్రారంభం



నవతెలంగాణ-గట్టు

మండలం బల్గేర గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని స్ట్రీట్ కాజు, గోకరాజు రంగ రాజు ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గది, కాంపౌండ్ వాల్‌ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, గట్టు మండల జడ్పీటీసీ బాసు శ్యామల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గది, వాల్ కాంపౌండ్ నిర్మాణంకు సహకరించిన ఎన్జీవో సంస్థను, గోకరాజు రంగరాజు విద్యార్థులను అభినందించారు. ఇప్పటికే స్ట్రీట్ కాజు ఎన్జీవో సంస్థ సహకారంతో వీధిలైట్లను, ప్రభుత్వ పాఠశాలలో పలు సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా జడ్పీటీసీ బాసు శ్యామల మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బలరాం నాయుడు ఆలూరు వెంకట్‌రాములు ఆంజనేయులు సురేష్, బత్తలయ్య, నరసింహులు, అహ్మద్, ఆరగిద్ద మల్లేష్, జమ్మన్న, రాయపురం నరసింహులు, శివన్న, తిమ్మప్ప బజారి, రాఘవేంద్ర, రంగస్వామి ప్రేమ్‌రాజు రాముడు లక్ష్మన్న గోపాల్ బంగి పరుశరామ్,రమేష్ నాగేష్ స్ట్రీట్ కాజు సంస్థ ప్రతినిధులు పవన్ కుమార్, వి.రాజేష్,రోహిత్ బౌలూరి, వినీత మాతృక తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలి వెళ్లిన ఆస్పత్రి కార్మికులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మికులపై కాంట్రాక్టర్ల వెట్టిచాకిరీ, వేధింపులును మానుకొని, ఆకారణంగా విధుల నుండి తొలగించడం ఆపాలని, జీఓ నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (AITUC) ఆధ్వర్యంలో గద్వాల నుండి తరలి వెళ్లారు. ఆస్పత్రి కార్మికుల హక్కులకై బుధవారం హైదరాబాదులోని డీఎంఎ కార్యాలయం ముందు జరుగుతున్న మహాధర్నాకు జోగులాంబ గద్వాల జిల్లా ఆస్పత్రి నుండి అధిక సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు జెండా ఊపిన అనంతరం వాహనాల్లో కార్మికులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ స్వీపర్స్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కార్మికులపై కాంట్రాక్టర్లు వేధింపులు చేస్తూ అనవసరంగా విధుల నుంచి తొలగిస్తున్నారని ప్రభుత్వ టెండర్ల ప్రకారం జీతాలు, పీఎఫ్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలాంటి ఏజెన్సీలపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోని సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 140 బెడ్లకు చేసే పనిని 220 బెడ్లకు కార్మికులతో వెట్టి చాకిరీ చేయస్తూ జీతాలు కూడా తక్కువగా ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు జరుగుతున్న అన్యాయం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సరైన సెలవులు లేకుండా, కార్మికుల స్వేచ్ఛను హరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పై డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్ కోఠిలోని డీఎంఈ ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బుల్లెట్ వెంకట్ రెడ్డి, ఆస్పత్రి సూపర్ వేజర్స్ బాషా, నాగరాజు, సెక్యూరిటీ పర్శ, లక్ష్మణ్, అమరేష్, జగదీశ్, అంబులెన్సు డ్రైవర్ మతిన్, ఆంజనేయులు, సువర్ణ, స్వీపర్స్ చామంతి, దేవమ్మ, నాగేంద్రమ్మ రంగస్వామి, మహేశ్వరీ, చిట్టెమ్మ, కుర్మన్న, తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శ



నవతెలంగాణ-ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి కూతురు ఇటీవలే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి, మాజీ సర్పంచ్ బండ్ల జ్యోతి వారి ఇంటికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే సతీమణి వెంటనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్ రెడ్డి, రంగస్వామి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ని ప్రకటించండి

- బీఎస్పీనియోజకవర్గ ఇన్‌ఛార్జీ బండారి రాజు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ అధికారంలోకొస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి జాబ్ మేళలు అంటూ నిరుద్యోగులని మభ్యపెట్టి ప్రయత్నం చేస్తుందని బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బండారి రాజ్ నిమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ ఎన్నికల ముక్కుందు సరూర్‌నగర్ హైదరాబాద్ స్టేడియంలో నిర్వహించిన యూత్ డిక్లరేషన్ సభలో నాటి టీపీసీసీ అధ్యక్షుడు, నేటి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం జూన్ 2 కల్లా ఖాళీ ఉద్యోగుల జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి, ఆరు నెలలు గడిచిన జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు వంశీ, మల్దకల్ మండలం అధ్యక్షులు గోవింద్, ఉపాధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

రైతులకు బ్యాంకు రుణాలు అందజేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

అర్హులైన రైతులకు, ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు విరివిగా రుణాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డీసీసీ / డీఎల్ఆర్‌సీ జిల్లాస్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రుణాలను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 59 బ్యాంకులు ఉన్నాయని, కేటి దొడ్డిలో మరొక నూతన బ్రాంచి ఏర్పాటు కొరకు చర్యలు చేపట్టాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ లక్ష్యం 170 కోట్లు కాగా, 216 కోట్ల రుణాలు అందజేసి 127శాతం లక్ష్యం సాధించి రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిచినందుకు జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు, డీఆర్‌డీఓ అధికారులకు అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా గత వార్షిక సంవత్సరంలో పంట రుణాలు, ప్రాధాన్యతరంగాలు, విద్యా రంగాలలో ఆశించినంతగా రుణాలు అందజేయలేకపోవడం జరిగిందన్నారు. అన్ని బ్యాంకుల ద్వారా గ్రామాలలో అర్హులను గుర్తించి విరివిగా రుణాలు అందించాలన్నారు.

ఇందుకు గాను గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి బ్యాంకు రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని జడ్పీ చైర్ పర్సన్ సరితతో కలిసి కలెక్టర్ రూ.5251.08 కోట్ల లక్ష్యంతో ఆవిష్కరించారు. వ్యవసాయ రంగానికి రూ.4191.23 కోట్లు, మధ్య, చిన్నతరహా పరిశ్రమలకు రూ.474.47 కోట్లు, ప్రాధాన్యతా రంగాలకు రూ.4821.77 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ.156.07 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.4675.42 లక్ష్యం కేటాయించగా, రూ.2703.46 రుణాలను అందజేసి 57.82 శాతం మాత్రమే లక్ష్యం సాధించడం జరిగిందని తెలిపారు.

అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యా లను సాధించేందుకు అన్ని రంగాలలో రుణాలు అందించే దిశగా కృషి చేయాలన్నారు. 2016-17 సంవత్సరం నుండి పెండింగ్‌గా ఉన్న యూసీలను వెంటనే క్లియర్ చేసి యస్సీ విద్యార్థులకు రుణాలు అందించాలన్నారు. ఇచ్చిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా కృషి చేయా లని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత, డీఆర్‌డీఓ, ఇన్‌ఛార్జ్ అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) నర్సింగరావు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఆర్‌బీఐ ఎల్‌డీఓ పృథ్వి పాల్గొనీ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గట్టు

మండలం పరిధిలోని వాయిలకుంట తండా, తారాపురం, ముచ్చోనిపల్లి గ్రామాలలో మండల పరిషత్‌లో ఎంపీపీ నిధుల నుండి 36 లక్షలతో నిర్మాణం చేసిన నిర్మాణం చేసిన అదనపు తరగతి గదులను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకి ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. 36 లక్షలతో ఎంపీపీ నిధులతో నిర్మాణమైన పాఠశాలలోని అదనపు తరగతిగలను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం తప్పెట్ల మొర్సు గ్రామంలో పాఠశాల కాంపౌండ్ వాల్, ఆధునిక భవనం 22 లక్షలతో నిర్మాణం చేసిన భవనం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాలలోని టాయిలెట్స్ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అనంతరం తప్పెట్ల మొర్సు గ్రామంలో పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సహబంతి భోజనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు అభివృద్ధి చెందాలని కేసీఆర్ ఆలోచించి మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మొదటి విడత నియోజకవర్గంలో కొన్ని పాఠశాలను ఎంపిక చేసి వాటిలో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలో వలే అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జడ్పీటీసీ బాసు శ్యామల, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ ఆనంద్ గౌడు, రంగస్వామి, పారిజాత, జెడ్పీ కో-ఆప్షన్ నెంబర్ ఇమాన్, మండలం కో-ఆప్షన్ నెంబర్ బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, గద్వాల తిమ్మప్ప, ఆలూరు రామయ్య శెట్టి, ఆంజనేయులు గౌడ్, మహేశ్వర్ రెడ్డి, చిన్న గోవిందు, జయన్న, రామకృష్ణ నాయుడు, నరేందర్ నాయక్, చిన్న గోవిందు,రామకృష్ణ నాయుడు, షాద్రిక్, నర్సింహులు, సోమశేఖర్, ఆంజనేయులు జయన్న, మూణ్య నాయక్ సోమ్లానాయక్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగహన కలిగి ఉండాలి : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి, **NCRP portal (www.cybercrime.gov.in** లో ఫిర్యాదు చేయాలని సైబర్ సెక్యూరిటీ వింగ్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు ప్రజలకు సూచించారు. బుదవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో ఐజ పట్టణంలో ప్రజలకు సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు గారు , ఐ జ ఎస్సై విజయ్ భాస్కర్ గారు సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ ఝ- కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి %ఉూ% వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని , బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే పెండింగ్ బిల్లుల కోసం ఏదైనా ప్రభుత్వ శాఖ వారు ఫోన్ చేసి %ఉూ% వివరాలు అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి %ంఎం, వఖఱశ్రీం% ద్వారా గాని,%ష్ఱ్ష్ఖజు్,ఎఝవతీ% ద్వారా వచ్చే %ఎశ్రీబవ% కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా %క్రీూరా% , ఇతర క్రికెట్ మ్యాచ్ ల సందర్భంగా యువత %క్రీూరా% డ్రీమ్ లెవెన్ అప్లికేషన్ లో ఇన్వెస్టెంట్ పెట్టీ రెండు టీమ్ లలో బెస్ట్ ఒక టీమ్ను సెలెక్ట్ చేసుకుంటారని వారు ఆడే ర్యాంకు ను బట్టీ తద్వారా పెట్టిన అమౌంట్ కు అదనంగా డబ్బుల వస్తు%శీ%టాయాని ఆ క్రమం లో సైబర్ నేరగాళ్లు అప్లికేషన్ లు పంపించి మేము మంచి టీం ను సెలక్ట్ చేస్తాము అని చెప్పి మన యూజర్ ఐడీ అడుగుతారని అవి మనం ఆశకు పోయి ఇచ్చినట్లు అయితే పలితంగా మన డేటా వాళ్ళకు వెళ్లిపోవడం వాళ్ల డబ్బులు కోల్పోవడం జరుగుతుందని , మరో విధంగా %ఖీజుణజు్% కొరియర్ పేరుతో మన ఫోన్ లకు కాల్ చేసి పోలీసులము అంటూ మీరు పెట్టిన ఆర్డర్ లో డ్రగ్స్ వచ్చాయని కావున మిమ్ములను అరెస్ట్ చేస్తామని లేడంటే డబ్బులు వేయాలని బెదిరిస్తారని ఎవరూ కూడా డబ్బులు వేయకుండా లోకల్ పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆన్లైన్ లో తక్కువ రేటుకు విలువైన వస్తువులు వస్తయంటే నమ్మి సైబర్ నేరాలకు గురి కావద్దని,అలాగే మిసో లో ఆన్లైన్ షాపింగ్ చేయడం వల్ల మీకు కొన్ని లక్షల లాటరీ తాకిందని అవి పంపడానికి కొత్త రిజిస్టర్ ఫీ అంటూ సైబర్ మోసగాళ్ళు మోసం చేసే ప్రయత్నం చేస్తారని అట్టి వాటి పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930కి సమాచారం అందించి **NCRP portal (www.cybercrime.gov.in** లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో కొత్త మెనూ ఏర్పాటు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

నవతెలంగాణ-ఇటిక్యాల

జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఈ ఏడాది కొత్త మెనూ ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ ఎర్రవల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ధర్మారం బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వసతి గృహాలు తెరిచి మూడు వారాలు గడుస్తున్నా ఇప్పటికీ అధికారులు కొత్త మెనూ ఏర్పాటు చేయకపోవడం దారుణమని అన్నారు. గతేడాది మెనూనే అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కొత్త మెనూ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకేంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



ఎంపీటీసీ సభ్యులకు ఘన సన్మానం



మల్దకల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ పాలకవర్గ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై మాట్లాడు తూ మల్దకల్ మండల ఎంపీపీ, జడ్పీటీసీ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఎంపీపీ రాజారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఐదు సంవత్స రాలు మాకు చేదోడు వాదోడుగా ఉండి మమ్ములను ముందుకు నడిపించారని అందుకు ఆయనకు కృతజ్ఞ తలు తెలుపు తున్నానని అన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు తిమ్మారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాటికుంట మధుసూదన్ రెడ్డి, తాటికుంట మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద ఈరన్న, చక్రధర్ రెడ్డి ఆయా గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మల్దకల్

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గురువారం 132 కేవీ గద్వాల్ సబ్‌స్టేషన్ నుండి వచ్చు 33 కేవీ మల్దకల్ ఫీడర్లో 33 కేవీ ఏబీ స్విచ్ ఏర్పాటు చేస్తున్నందున 33/11 కేవీ మల్లకల్, మల్లందొడ్డి, సాతర్ల సబ్ స్టేషన్‌కు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది . కావున మల్దకల్ సబ్ స్టేషన్ పరిధిలోని మల్దకల్, పెద్దొడ్డి, కె.ఆర్.చెరువు, శేషంపల్లి, చర్లగాలుపాడు నీల్‌పల్లిలకు, మల్లందొడ్డి సబ్‌స్టేషన్ పరిధిలో మల్లెందొడ్డి, ఏల్వూరు, విఠలాపురం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాం. కావున గ్రామ విద్యుత్ వినియోగదారులందరూ పైవిషయాన్ని గమనించి సహకరించగలరు. ఎస్.గోవిందు ఏడీఈ అయిజ, బి.దుర్గా ప్రసాద్ ఏఈ మల్దకల్ తెలిపారు.

తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎంపీపీ, జడ్పీటీసీ



నవతెలంగాణ- మల్దకల్

మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీపీ జడ్పిటిసిలు ఎంపిటిసి కూడా స్వామివారిని దర్శించుకోవడం జరిగింది నేటితో పదవీకాలం ముగియనున్న సందర్భంగా మల్దకల్ మండల జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, ఎంపీటీసీలు గోపాల్ రెడ్డి తదితరులు బుధవారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పట్వారి అరవేంద్రరావు అర్చకులు దేవాలయంలో స్వాగతం పలికి అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర రావు, చక్రధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయులకు వీడ్కోలు



నవతెలంగాణ-ఉండవల్లి

గౌరవ ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీ ప్రజా ప్రతినిధులకు ఘనంగా ఆత్మీయ వీడుకోలు సన్మానం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధికారులు వెల్లడించారు. బుధవారం మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఐదేళ్ల కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాప్రతినిధులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం చేపడుతున్నట్లు వారు తెలిపారు . గౌరి ఎంపీటీసీలు ఈ కార్యక్రమానికి సహకరించాలని వారు తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. బుధవారం మండల పరిధిలోని బోరవెల్లి గ్రామంలో ఉపాధి సిబ్బందితో కూలీలతో ప్రారంభించారు. ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

యువకుడిని సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల



నవతెలంగాణ- గట్టు

గట్టు మండలం ముచ్చోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిన్న గోవిందు కుమారుడు ప్రేమ్ రాజ్ ఇటీవల మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. బుధవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రేమ్ రాజును అభినందించి సన్మానించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గట్టు మండలంలో ముచ్చోనిపల్లి గ్రామాలలో మొట్టమొదటి ఉద్యోగం సాధించిన విద్యార్థి ప్రేమ్ రాజ్ అని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో గట్టు మండలంలోని ప్రతి గ్రామంలో విద్యారంగం అభివృద్ధి చెందిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను కచ్చితంగా చదివించి ప్రేమ్ రాజులా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్ ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి బాసు శ్యామల, గట్టు మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.